# ఓ ఉత్తరం కథ ★

రచన :
శ్రీ బి. వి. డి. ప్రసాదరావు.

"హలో..."

"— — —"

"మాట్లాడుతోంది, ఎస్. ఐ. రాంనాథ్..."

"— — —"

"నమస్తే, నమస్తే మాడండీ, రాజారావ్ సిన్హా గారూ! మీ షాపులో 'టుఇన్ రేడియో క్యాసెట్ రికార్డర్' ఉన్నాయనుకుంటా"

"— — —"

"అయితే మాకు ఒకటి కావాలండి దాంతో పాటుతో ఒక 'యమ్టీ క్యాసెట్;' 'శంకరాభరణం'తో పాటు మరి కొన్ని సినిమా పాటలున్న...ఆఁ...ఆఁ. తెలుగువే క్యాసెట్స్ కావాలండీ..."

"— — —"

"నేను క్యాంపు వెళ్తున్నాను. మాకు అవి అర్జంట్‌గా కావాలి...మా మనిషిని పంపిస్తున్నాను...అతనితోనే వాటి రసీదును కూడా పంపించండి...వెంటనే డబ్బు పంపించే ఏర్పాటు చేస్తాను".

"— — —"

"మా మనిషి గుర్తులంటే, తెల్లపాంటులో ఎర్ర చొక్కా టక్ చేసి, మోడ్రన్‌గా వుంటాడు. ఇంకెందుకు అతనొక సింగ్ పేరు గురుసింగ్"

"... ... ..."

"థాంక్యూ ..."

• • •

"హలో ..."

"... ... ..."

"కవీ! గురుసింగ్ అనే వ్యక్తి ద్వారా ఒక రేడియో క్యాసెట్ రికార్డర్‌ను, కొన్ని క్యాసెట్స్‌ను పంపిస్తున్నాను. వాటిని తీసుకొని, అతనిచ్చే రసీదులోని డబ్బును ఇవ్వు"

"... ... ..."

"ఎందుకేమిటి, డియర్! నీవు ఒక్కర్తివే ఇంట్లో ఉండలేక బోర్ ఫీలవ్వడంలేదా? అందుకే కొంటున్నా ఈ భర్తని చిరుకానుకను స్వీకరించవా? ప్లీజ్"

"... ... ..."

"థాంక్యూ"

"... ... ..."

"కిస్ ఇచ్చినందుకు"

"... ... ..."

"ఇదిగో క్యాంపుకే రడీ అయివున్నాను. బయట అంతా నా కోసమే చూస్తూ వున్నారు. వుంటా మరి ప్చ్..."

"... ... ..."

"మిస్సవ్ దాట్, ప్లీజ్!"

• • •

కాలింగ్ బెల్ పని చెయ్యడంతో, చదువుతూన్న పుస్తకంను ప్రక్కన పడేసి, మంచంమీంచి లేచింది కవిత. వెళ్ళి తలుపు తీసింది. ఎదురుగావున్న పరిచయం లేని వ్యక్తిని ఎగాదిగా చూస్తూ...

"ఏం కావాలి?" అడిగింది.

"మీరు ..."

"మిసెస్ రాం నాథ్‌ని ..."

"నమస్తే, మేడమ్! నేను గురుసింగ్‌ని. సార్ గారు పంపించారు" అంటూ ప్యాక్ చేసున్న ఓ అట్టపెట్టెను ఆమె కదించాడతడు.

దాన్నందుకుంటూ, "రసీదు తీసుకువచ్చావా?" అవడిగింది కవిత.

"యస్ మేడమ్!" అంటూ రసీదును కవిత కందించాడు గురుసింగ్.

కవిత లోనికి వెళ్ళింది – అట్టపెట్టె, రసీదులతో.

కొన్ని క్షణాల తర్వాత అక్కడకు వచ్చింది – రసీదులోని డబ్బుతో.

డబ్బు నందుకుంటూ – "మేడమ్! ఆ రసీదును కూడా ఇవ్వండి. డబ్బు అందిపోయినట్టు దాని మీద సంతకం చేయించి తీసుకు వస్తాను" అన్నాడు గురుసింగ్.

లోనికి వెళ్ళి, మళ్ళీ వచ్చింది కవిత – రసీదుతో.

రసీదు నందుకుంటూ, "సార్‌గారు ఫోన్‌లో అడగడం మర్చిపోయారట ఇప్పుడు నేను తెచ్చిన

క్యాసెట్స్ - శంకరాభరణం, ఆటగాడు, పాటగాడు, కేటుగాడు, సోగ్గాడు సినిమాల్లోని పాటలున్నవి. ఇవి కాక, మీ కింకా ఏం కావాలో తెలుసుకోని, వాటిన్ని కూడా తెచ్చి మీ కిమ్మనమన్నారు. ఏం కావాలో చెప్పండి" అడిగాడు గురుసింగ్.

వెంటనే ఏం చెప్పాలో అర్థంకాక, ప్రస్తుతానికి ఇవి చాలు అనంది కవిత లోగొంతులో.

చిన్నగా నవ్వేసి, మరొస్తా, మేడమ్! మరో అర గంటలో ఈ రసీదును తెచ్చి ఇచ్చేస్తా అన్నట్టు మర్చి పోయాను. సార్ గారు మరీమరీ చెప్పారు, అర్డర్లీ లీవులో వున్నాడట కదండీ. మిమ్మల్ని అందుకే కాస్త జాగ్రత్తగా వుండమని చెప్పారు అన్నాడు గురుసింగ్.

కవిత చిన్నగా నవ్వేసింది. భర్త 'ప్రేమ'కు తృప్తి పడింది. గురుసింగ్ వెళ్ళి పోయాడు - కవితలో చేప్పేసి.

• • •

టేపులోంచి వస్తూన్న 'శంకరాభరణం'లోని పాటను వింటూ, మంచం మీద పడుకుంది కవిత. పాట విను సొంపుగా వుంది అనుకుంది కవిత, కొన్నిక్షణాల తర్వాత కొన్ని నిమిషాలు 'రీవ్యాక్' చేసి, విన్నది కవిత.

మరో పాట వస్తోంది. అంతలోనే కవితకు ఏదో గుర్తు కొచ్చినట్టు లేచింది. టేపు మూమెంట్ ను ఆఫ్ చేసేసి, డ్రాయింగ్ రూంలోకి వెళ్ళింది.

అక్కడ టేబిల్ మీద అప్పటి వరకున్న క్లాత్ ను తీసేసి, మరో క్లాత్ ను పరిచింది. దానిమీద, ఓ ప్రక్కన 'రేడియో క్యాసెట్ రికార్డర్'ను తెచ్చి, వుంచింది. దాని ప్రక్కన, కొంచెం దూరంలో ఓ ఫ్లవర్ వేజ్ ను వుంచింది. ఆ రెండింటికి మధ్య తమ పెళ్ళి ఫోటో వున్న ఓ కర్ర ఫోటో ఫ్రేంను వుంచింది. వెంటనే కొంచెం దూరంగా వెళ్ళి, టేబిల్ వంక చూసింది, పరిశీలనగా, 'సింప్లీ సూపర్బ' అనుకుంది, తృప్తిగా వూపిరి పీల్చుకొని.

మళ్ళీ టేపుకు మూమెంట్ నిచ్చింది. ఇందాకటి పాట మళ్ళీ మొదలైంది, సగంనించే. ఆ పాటను వింటూ, సోఫాలో కూచుంది కవిత.

• • •


భర్త క్యాంపు నుంచి వచ్చేసరికి, కవిత నీటుగా తయారై, డ్రాయింగ్ రూంలో కూచునుంది - టేపు లోంచి వస్తూన్న 'వేటగాడు'లోని పాటను వింటూ,

రాంనాథ్ 'రికార్డర్'ను చూసి క్షణకాలం మాట్లాడ లేక పోయాడు - తర్వాత -

కవీ! ఎక్కడదది?! అడిగాడు, చిన్నగా.

భర్త వంక ఏదోలా చూసి, ఏమిటలా అడుగు తున్నారు? మీరేగా పంపించారు! అంది కవిత అదోలా.

నేనా? రాంనాథ్ లో ఆశ్చర్యం ... ఆందోళన ...


మా వద్ద...

"టర్కీస్ డాక్టర్"

♦ ఫైన్ జెట్టి. ♦ పోలింగ్ అయిలెట్.
♦ ఇంటర్ లాక్. ♦ ఫేన్సీరకాలు.

రీసైజు, అన్ని విధములైన బనియన్లు, అన్ని రకాలలోనూ దొరకును.

★

ఆర్డర్లను వెంటనే గమనించి పంపబడును.

**Turkey Knittings**
D-94 (I), Lakshmi Nagar
TIRUPUR-638 602

ఊఁ. ఫోన్‌లో చెప్పారుగా... గురుసింగు ద్వారా వీట్ని పంపిస్తున్నాను; బిల్లుకూడా 'పే' చెయ్యమని.

గురుసింగా?!

ఊఁ, బిల్లు కూడా చెల్లించేశాను. బిల్లు మీద సంతకం చెయ్యించి తెస్తానన్నాడు. ఇంకా తేలేదు. అదే చెప్పా లనుకుంటున్నాను. ఇంతలో ఇదేమిటి? జోక్ చెయ్యడం లేదుకదా? గబగబా అంది కవిత.

చంపావ్, ఫోన్, ఎవడువాడు?! నాకేమీ తెలీదు. వాడెవడో మనల్ని మోసం చేశాడు. ఇది ఎలా జరిగింది?!

భర్త ధోరణి వింత వింతగా వుంది కవితకు.

రాంనాథ్ ఏదో అడగబోతున్నాడు; అంతలోనే ఎదురింటి కుర్రాడు అక్కడకు వచ్చాడు.

అంకుల్! ఎవరో ఇది మీకు ఇమ్మనమని ఇచ్చారు. అంటూ ఓ కవర్‌ను రాంనాథ్‌కిచ్చాడు.

దాన్నందుకుంటూ, ఎవరు?! అడిగాడు రాంనాథ్ ఆత్రంగా.

ఏమో! అమాయకంగా అన్నాడా కుర్రాడు.

ఎలా వుంటాడు?!

తెల్లపాంటు, ఎర్రచొక్కా, టక్ చేసుకొని వున్నాడు. బాగా గడ్డం వుంది.

బయట వున్నా...

లేదు సైకిల్ మీద అప్పుడే పోయాడు. రాంనాథ్‌కి అడ్డుపడి చెప్పాడా కుర్రాడు.

బయటికి పోయి, ఏడు... పోఁ... కవరందుకుని అరిచాడు రాంనాథ్.

ఆ కుర్రాడు బిక్క మొహంతో బయటకు నడిచాడు.

ఆ మనిషి గురుసింగే అయివుంటాడండీ ఉదయం అదే డ్రస్‌లో వచ్చాడు. మెల్లగా చెప్పింది కవిత.

రామ్‌నాథ్ గబగబా కవర్‌ను చించాడు. అందులోంచి కాగితాన్ని తీశాడు. దాని మడతలు విప్పాడు. ఆ కాగితంకు పిన్ చేసి ఓ రసీదు వుంది. ఆ కాగితం మీద తెలుగులో టైపు చేసి ఇలా వుంది–

"అన్నీ కలిసి రావడంతో మిమ్మల్ని మోసం చెయ్యగలిగాను. క్షమించండి. (మీలాంటి వార్ని మోసం చెయ్యడం నాకు గర్వంగా వుందికూడా.)

నేను 'సింగు'ని కాను. నా పేరు గురుసింగు కాదు. నా కుటుంబ పోషణార్థం అప్పుడప్పుడూ ఇలా ఏదో మారు వేషం వేస్తాను. అదే ఇది. మా కుటుంబం మరో ఆరు నెలలు హాయిగా బ్రతకగలదు. అప్పటి వరకు ఇటువంటి మోసం మరెక్కడా చెయ్యను. నీ మీద ఒట్టు. ఈ లోపు ఉద్యోగమే వచ్చేస్తే, ఎప్పుడు, ఎవర్నీ, మరి మోసం చెయ్యను, ప్రామిస్.

ఈ సందర్భంలో – మీ ద్వారా 'ఇలాంటి' సహాయం లభించినందుకు మీకు, ఉద్యోగం రావడానికి వుపయోగ పడక పోయినా 'ఇలాంటి' ఐడియాలను ఇవ్వడానికి ఉపయోగపడుతూన్న నా బి. కాం. కు, మిమిక్రీ చెయ్యడానికి అనువైన నా గొంతుకకు, పబ్లిక్ బూత్‌లోని పోన్‌కు నా థాంక్స్...!

చివరిగా – ఈ ఉత్తరంతో పాటు రాజారావ్ సిన్హాగా రిచ్చిన 'రసీదు'ను జత పరుస్తున్నాను. గ్రహించ గలరు.

సంతకం లేని ఆ ఉత్తరంను మరోసారి చదివాడు రాంనాథ్.

అతని కంతా గందరగోళంగా వుంది. అతని కళ్ళల్లో సన్నగా నీటి పొరలు.

అంతలోనే – పోన్ రింగైంది. వెళ్ళి, రిసీవర్ అందుకున్నాడు రాంనాథ్.

హలో!

... ... ...

ఆఁ నేనే... ఎస్. ఐ. రాంనాథ్‌ని...

... ... ...

ఎవరు? రాజారావ్ సిన్హాగారా!

అవును!

మీరు పోనులో చెప్పినట్టు రెకార్డ్స్ మరియు కాలి కేన్ కట్ బిల్లుతో పంపించాను రసీదు కూడా పంపించాను దానికి డబ్బు దయచేసి పంపుతారా? రశీది మిద దగ్గరే వుంది అని చెప్పారు సిన్హాగారు.

ఎస్. ఐ. రామనాథం మొఖం ఎర్రబారి పోయింది. భార్య చేసిన పొరపాటుకు, మర్యాద కాపాడుకో వాలని వెంటనే దకీదు, డబ్బును సిన్హాగారికి సమర్పించుకున్నాడు.